అభేద్యమైన సంకుచితత్వం

చేతిలోంచి తప్పించుకోవడానికి, విశ్వ ప్రయత్నం చేస్తున్న ఉత్తరంవైపు కన్నీటితో చూసింది విజయ. కన్నీటి తుళ్ళలో ఉత్తరంఅంతా అలుక్కుపోయింది. అతరాలన్ని అస్పష్టంగా కరిగిపోతున్నాయి. ఉత్తరాన్ని జాగ్రత్తగా మడిచి హృదయానికి గాఢంగా హత్తుకుంది. ఫ్రెండ్ పుస్తకంలో ఉన్న మరో ఉత్తరాన్ని తీసిచూసింది విజయ ఆత్రంగా దాన్ని చదువుతున్న విజయ కళ్ళల్లో చిత్రాతి చిత్రంగా రంగులు మారాయి. విజయా! నేను వారం రోజుల్లో రాజాలమకొంటున్నాను" ఎదురుగాఉన్న ఉత్తరంలోంచి అన్నయ్య గంభీరంగా అంటున్నాడు. చేతిలోంచి జారి డ్రాయర్‌లో పడిపోయింది. వగం తడినిపోయిన మొదటి ఉత్తరాన్ని చేతిలోపట్టుకుని వాలుకుర్చీలో జారిపోయింది.

కనుముందున్న అస్పష్టపు మనశ్చిత్రాలు క్రమంగా విడిపోయాయి. విషయం అవగాహన కాగానే విజయ మనసులో పెనవేసుకుపోయిన సమస్యలు

కథానిక

ముంతుకెరలా ప్రక్కకు తప్పుకున్నాయి. జీవితంగా ఈ రాపాతంగా విషాద మయాలు రాలిపోయాయి.

అదన్నమాట శేఖరం హృదయం తాని కోసం. తనచేతిలో గిలగిలకొడుతున్న తీర్పాదిపాటి ఉత్తరాన్ని చూస్తున్న విజయకళ్ళముందు. గతజీవితపు అజ్ఞాత అనుభవాలు సుళ్ళుతిరిగిపోయాయి.

* * *

కథనయజ్ఞం బయోగాలో కారుతున్న కన్నీటి తుడుచుకుని తేరిచూస్తుంది విజయ. తలంతా భారంగాఉంది. అర్థం కాని తీవ్రతంలా గమ్యంలేని ప్రయాణం. పెట్టుకలు ముఖంమీద పిచ్చి పిచ్చిగా నాట్యంచేస్తున్నాయి ముఖం నిండ అబ్బ! ఎంతబాగాకారాడు. కథ చదువుతుంటే ఎక్కడుండో తనకెదురుగా అగ్గలమీసకుంచి తమ పని బయోయి పట్టుగా ఇంకిపోయినకన్నీరు జాబూకూ చారల్ని అద్దంలో చూస్తున్న విజయ ముఖంలో జీవంలేని చిరునవ్వు ఒకటి చిగ్గగా మెరిసింది.

వగతులతనుంచి తెలువడ్డ ప్రేమికు నిలా ఒకసారి ఒళ్ళువిరిచి నుంచుని జడ విప్పదీసింది విజయ.

"అమ్మాయ్" ఇటురామ్మా" తండ్రి పిలుపునిని జడవేసుకుంటున్న విజయ వంచలోనివచ్చింది.

హాలులోఉన్న మానవవ్యక్తిని చూసి గుమ్మందగ్గరే కాలు నిలద్రొక్కుకుంది.

"కానిని మంచినీళ్ళపట్టుకురామ్మా" కాళ్లుకడుక్కోవడానికి వెళ్తూ అన్నారు శాస్త్రిగారు.

గబగబా కుండలోంచి మంచినీళ్ళు తీసుకొచ్చి ఇచ్చింది విజయ.

"ఇతనెవరో తెలుసా? మంచినీళ్ళ గ్లాసు అందిస్తూ అన్నాడు శాస్త్రిగారు.

"చెప్పకుండా ఎలాతెలుస్తుంది" విజయ వవ్యకూడా అన్న మాటలకు రెప్ప వాల్చకుండా చూస్తున్న అతను "థేస్ చెల్లాయి బాగాఅన్నావు పరిచయం చెయ్యకుండా ఎలాతెలుస్తుందేమిటి" అన్నాడు.

ఆ వింత సంశోధనకు తండ్రీ కూతు ళ్ళిద్దరూ ఆశ్చర్యపోయారు.

"చెల్లాయి" ఎంత నిండుగా పిల్చాడు అతను అనుకొంది విజయ.

"ఇతను మాధవరావు, గొప్ప రచయిత, కళాపిపాసకుడు" పరిచయం చేశారు శాస్త్రిగారు.

"ఆ, ఆపండి. మీరు పొగిడినంత కాదు. వదో కొద్దిగా వ్రాస్తాను" మాధవ్ సిగ్గుగా అన్నాడు.

"కాకు తెలుసుశోయ్. మీ నాన్నకు తగ్గబాడివే. అప్పుడు మీనాన్న అట్లాగే అనేవాడుష్. పత్రికలు అన్నీ మోగి పోయాయి, అబ్బ ఎన్ని ఉత్తరాలూ వచ్చేవి. వాడికవన్నీ చదవడానికి ఓపిక ఎలా ఉండేదో. కానీ అని చూస్తుంటే నాకు మాత్రం చెడ్డ చిరాకుగా ఉండేది" కుర్చీలో కూర్చుంటూ అన్నారు శాస్త్రిగారు.

విజయకి చప్పున గుర్తుకు వచ్చింది. అంతాక తమ చదివినకథ ఆతనిదేనన్న మాట. రచయిత "మాధవ్‌రావ్" అన్నట్టుగా గుర్తు.

"మీరెందులో వ్రాస్తూ ఉంటారు.

"పీజీ ఒకావచనం సంశోధం తీసేసే కాగుంటుంది. చక్కగా "అన్నయ్యా" అని పిలుస్తే హాయిగా ఉంటుంది" మాధవ్ కంఠంలో ఆవేదన ధ్వనించింది.

అలాగే అన్నయ్యా. అన్నయ్యగా లభించడమేమిటి. మీరు అన్నది నేను కాదనడమేమిటి. ఎందులో వ్రాస్తూ ఉంటారో చెప్పండి ఈసారి. "కాధ" అనేది మాధవరావు అనే అతను వ్రాశాడని పత్రికలో ఇప్పుడే చూసినట్టుగుర్తు. అది మీరేనేమోనని అడుగుతున్నాను.

"ఆ చదివావన్నమాట. ఎలా ఉందేమిటి? ప్రశ్నించాడు మాధవ్.

క్షణం క్రితం అతన్నిగురించి ఆలోచించడమేమిటి. ఇప్పుడు చూడటమేమిటి. ఉత్సాహం వచ్చింది విజయకి.

"అంతా పెచ్చుకుంటే బాగుండేదేమో. ఇప్పుడు సరిగ్గా నాకళ్ళు ఎలా ఉన్నాయో చూసి చెప్పండి" మాటిగా చూస్తూ అంది విజయ.

"కథ ఏమిటో చదువుతుంటే" గబగబా కథలు అంతకాగా రాస్తుంది. అని అడుగుతుంటే అందరూ మెచ్చుకుంటే నాకెంత సంతోషంగా ఉంటుందో రాధకూడా అంతేనమ్మా ఎంత బాగా వ్రాసేదనుకున్నావ్" ఉత్సాహంగా అన్నాడు మాధవ్.

"ఇదంతా నీ చలవేనన్నయ్యా ఇన్ని రోజులూ నీ వెలా తెలియకుండా ఉన్నావో నాకర్థంగావడంలేదు. నీన్ను విడిచిపెట్టాలంటేనే నాకు చాలాబాధగా ఉంది" అనుకోకుండా అనేసింది విజయ.

"అదేమిటే నన్ను విడిచి ఎందుకు ఉండాలనుకొంటున్నావు" కలవరపాటుతో అన్నాడు మాధవ్.

అబ్బే వ్రదన్నయ్యా ఏమో అనాలని పించింది విజయ హఠాత్తుగా అనేసి వెళ్ళిపోవడంతో శూన్యంలోకి చూసి చేతులు జోడించాడు మాధవ్.

ఆరోజు రాధ తనను విడిచి వెళ్ళి పోతున్నపుడు సరిగ్గా ఇలాగేఅంది ముందు.

"ఏమిటో అన్నయ్య చిన్నప్పటినుంచి తల్లికన్నా ఎక్కువగా పెంచావు. ఎన్నిరోజులో నాజీవితంలో నిన్నువిడిచి పెట్టాలన్నరోజు ఎలాఉంటుందో. అన్న ఏన్నాళ్లకు నువ్వే అన్నయ్య అవ్వాలని కోరుకుంటున్నానన్నయ్యా" అందిరాధ అప్పుడు కేవలం నవ్విఊరుకున్నాడు. ఇప్పుడో, ఏమో ఏదోఉంది. తనకి ఉన్న సుఖశాంతులుకూడా లభించవా? రాధగా మూర్తీభవిస్తున్న మాధవ్ మనసులో అనుమాన విశాలాలు తాండవ మాడాయి.

మర్నాడు మాధవ్‌తోపాటు ఇంటికి వచ్చిన మరోవ్యక్తిని చూసి ఆశ్చర్య పోయింది విజయ మాధవ్ ముఖంలో జీవకళలేదు. వర్షాకాలమునాటి మేఘంలా ఉంది. కదిలిస్తే కుండపోతలా జలజలా రాలేటట్లున్నాయి కన్నీళ్ళు.

"విజయా! భారంగా పిల్చాడు మాధవ్. దగ్గరికి రాబోతున్న విజయ కాళ్ళు తడబడిపోయాయి ఆకారణంగా. విజయా నాకు పూనా ట్రాన్స్‌ఫర్ అయిందమ్మా. అతను శేఖర్ చిన్నవాడు నా క్లాసుమేటు. ఇప్పుడు నా పోస్టులోజాయినవుతాడు. రేపు ప్రయాణం కావాలి". శేఖరం వెళ్ళిపోయిన తరువాత కుర్చీలో చేరగిలవడుతూ అన్నాడు.

శేఖర్ దృష్టినుంచి బలవంతంగా కళ్ళుత్రిప్పిన విజయ కనురెప్పలు వివశతంగా చలించాయి.

"నీవెక్కడ అడుగుపెట్టినా అంతే. అందరినీ బాధపెట్టి నేను బాధపడట మూను. వస్తానమ్మా ఉత్తరాలు వ్రాస్తూ ఉండు. కథలు వ్రాయడం మానెయ్యకు. ఏదన్నా సహాయం కావలసివస్తే మరచి పోకు ఈ అన్నయ్యని" నోట్లోంచిమాట రాకుండా పూడుకుపోయిన గొంతుతని నవరిస్తూ చివరిసారిగా విజయ కన్నీళ్ళను తుడిచి రైలెక్కాడు మాధవ్.

* * *

జీవితం నిరుద్దేశంగా, పథనిహీనంగా గడచిపోతున్న నిస్సహాయస్థితిలో వసి పిల్లల నవ్వులాటలా భావనకే అందని మధురలాలసతో అనుక్షణం నూతన జీవిత మాధుర్య పరాజ్ఞలోకనానికి ప్రోత్సాహం ఇస్తూఉండే మాధవ్ అన్నయ్య దూరం కావడంతో విజయకి కొన్ని రోజులు బాధగా రసవిహీనంగా కల్పించాయి.

వెలితి పర్చడిన విజయ హృదయం లోకి గంభీరంగా అడుగుపెట్టాడు శేఖరం. నీటుగా, అందంగా ప్రత్యాత శిల్పి మలచిన సౌందర్యమూర్తిలా ఉండే శేఖరం ప్రతిమ విజయకి గిలిగింతలు పెడ్తూ ఉండేది. వలపుల నీలినీడల తెర చాటున గంభీరరహితమైన శేఖ సంకుచితత్వము మరుగున పడిపోయింది. అనంతమైన జీవనయాత్రా పథంలో గమ్యస్థానాని కేసిన మైలురాళ్ళను వదిలి మైకంగా అడ్డదారిన పడిపోయింది విజయ.

శేఖర్ సహచర్యంతో కథలన్నీ మాతన పోకడలుపోయాయి. మధుర భావాలతో ఊహాలోకాల్లో తేలిపోతూండే విజయ కథలు కొత్త అందాన్ని ఇస్తూ పాఠకుల ఆదరాభిమానాలు పొందాయి. మాధవ్ దూరంగా ఉన్నా విమర్శలు చక్కగా చేస్తూ ఉండేవాడు.

ఎప్పుడూ అంతదూరంనుంచి రావాలని ఉన్నా, రాలేకపోయేవాడుమాధవ్. క్రమంగా మాధవ్ స్మృతిని తగ్గించేసి ఆ స్థానాన్ని శేఖరాలికి ఇచ్చేసింది విజయ. తత్ఫలితంగా అజ్ఞానమనే దీపశిఖలో పూర్తిగా కలతము అయిపోయింది.

* * *

"విజయా" శేఖరం కంఠం కర్కశంగా మోగింది. వంటింట్లో పనిచేస్తున్న విజయ కంగారుగా పిల్చింది.

"ఏమిటి కది" చేతిలోని ఉత్తరాన్ని ముఖాన విసిరేశ్తూ అన్నాడు శేఖరం దాన్ని చదువుతున్న విజయ కళ్ళు సంతోషంగా వెలిగిపోయాయి.

"ఏముంది మాధవ్ అన్నయ్య మొన్న సేరాసినకథకు విమర్శరాశాడు" మడిచేస్తూ అంది విజయ.

"విజయా" శేఖరం అరుపుకి తల్లిళ్ళి పడి చూసింది విజయ.

"విజయా ఇదే మొదటి సారిగా చెబుతున్నాను. వాడికి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపావంటే నేను ఊరుకోను. తర్వాత నీ యిష్టం" వెళ్ళిపోతూ అన్నాడు. విజయకి కన్నీళ్ళతోపాటు కోపంకూడా నుళ్ళుతిరిగిపోయింది.

"ఏమిటండి మీరనేది అదివరోకాదు అన్నయ్య వ్రాసిందే. మీరేమిటీ అంటున్నారు" అంతకన్నా ఎక్కువ అవకాశం పోయింది.

"పటప్" శేఖరం మాటుకాలితో నేలను పొగరుగా తన్నాడు.

"నాకుతెలుసు అది ఎవడురాసిందో అన్నయ్యగారితోనాటకాలాడటం అంత కన్నా తెలుసులే. వాడి అమ్మవేషాలు వాడివేషాలు నాదగ్గరకాదు. మీయింట్లో చేసినట్టుకాదు. అవసరంగా నన్ను రెచ్చ గొట్టకు. నన్ను గుర్తుపెట్టుకో."

శేఖరం వెళ్ళినవైపే చూస్తూ కూర్చుండిపోయింది. అబ్బ ఎంత కుత్సితం. ఈమనిషినా తనుప్రేమించింది. హృదయపూర్వకంగా ఆహ్వానించింది. వివాహం చేసుకోవాలని తహతహలాడింది. అన్నయ్య మాటనుకూడా త్రోసిపుచ్చింది. ఛీ, ఛీ, ఒకగర్భకోశాన్ని ఖనించకపోయినా ఆప్యాయంగా లభించిన అన్నయ్య నీచుడా! ఛీ. ఏం సంబంధం అంటగట్టాడు. కోపంతో ఊగిపోతూ పడికట్లు బిగించిన విజయ వంచేయలేక తల వాల్చేసింది.

మర్నాడు ఉత్తరాలికి ఒకవాలు వ్రాసినా చించిపారేసింది. "నీకు తెలీదు విజ్ఞీ వాడు ఎటువంటివాడో పైకి అట్లాగే ఉంటాడు. నువ్వంటే మాత్రం నాకు ద్వేషమా అయినా వాడి వలలో నువ్వు పడకపోవడమే మంచిద యింది" అమాయకంగా అంటున్న శేఖరం మొఖంలోకి అయోమయంగా చూస్తూ ఏదీ నిర్ణయించుకోలేక ఆతని పశ్చత్తాపాలని అతుక్కుపోయింది విజయ. స్త్రీ అర్థంలేని ఆత్మార్పణను చూసి బాధగా నిట్టూర్చి మట్టులాటుకు తప్పుకున్నాడు చంద్రుడు.

అంతే. ఆతరువాత మళ్ళీ మాధవ్ ఉత్తరం విజయకంటపడలేదు.

"అన్నయ్యకి ఉత్తరాలు వ్రాయటం లేదేమమ్మా" అనడిగారు ఒకమాటు విజయతండ్రి.

విజయమొఖంలో భావాలు చిత్ర విచిత్రంగా మారిపోయాయి. చెప్పలేక చివరకి చెప్పేసింది ఆసంభావనని. అను కోని జవాబులకు బిత్తరపోయారు శాస్త్రి గారు.

"అవునమ్మాఇదేలోకం.అన్నయ్యగా పరాయివురుషుడిని తలోకం ఆదరించ లేదు. అంతేనమ్మా అన్నయ్యకి నేనేదో సమాధానం చెబుతానుతే... నీమనసు లోనే దాచుకో.సంసారంమాత్రంపాడు చేసుకోకు" బాధగా అన్నారు.

నిజమేననిపించింది విజయకు. ప్రాణ ప్రదంగా పెంచినతండ్రి అయితేనేం, అన్నయ్య అయితేనేం మధ్యలోవచ్చిన శర్మమాటలకి ఎదురు తిరగకుండా ఉండాలి. శేఖరపోతే జాబూకులు కట్టు కుంది తలోకం ఎప్పుడో అన్నయ్య అన్న మాటలుకఠోరసత్యాలుగా గుర్తుకు వచ్చాయి విజయకి

"అదికాదమ్మా విజయా! అన్నా చెల్లెళ్ళ సంబంధం పుట్టింట్లో ఉన్నంత వరకే నమ్మా, అత్తవారింటికి వెళ్ళిన తరువాత దానంతటఅదే తగ్గిపోయి చుట్టపుచూపు అయిపోతుంది. అలాఅని అనురాగాలు నశిస్తాయి. అనుకోవటం కాదు. ఈసంఘంలో భార్యా, భర్తల సంబంధం విడదీయరానిది. ఆసంఘం నాని విడిపడి మనం బ్రతకలేము. ఉదా హరణగా నన్నుతీసుకో. నేను నీసొంత అన్నయ్యగా నీహృదయంలో నాకూ పవిత్రస్థానంఉంది. కాని అది లోకం గుర్తించదు. లోకంకూడా ఎందుకు? నువ్వేగుర్తించలేవు. రేపు నువ్వు అత్త వారింటికి వెళ్ళినతరువాత ఏదోకారణంతో బావతో నాకు, మాటపట్టింపు వస్తే నీకెంత చెల్లెల్ని అయితేనేం, ఆయన మాత్రం అనుమానంగా మాట్లాడటం నేను చూడలేను "నీకన్నా నామైత్రీ కాళికట్టిన భర్తఎక్కువనుకో"అని మొఖానే అనేస్తావు. అదీ సహజమే ఏప్రీకూడా ఎంత ప్రాణసముడవైనా భర్తని ఆగౌరవపరుస్తుంటే చూడలేదు. అవునా? కాదా?అనడిగాడు అన్నయ్య.

అప్పుడుమాత్రం తేలికగా నవ్వేసి ఏదో వాదించింది తను. కాని తన నిజ జీవితంలోకి వచ్చేసరికి అనుభవమయింది. అయినా శేఖర్‌కి అంతద్వేషం ఎందుకో బుర్ర బద్దలుకొట్టుకున్నా అర్థం అయేదే కాదు.

ఇప్పుడు ఆసమస్యకు సమాధానం దొరికింది. చేతిలోని ఉత్తరాన్ని మెల్లిగా విప్పింది. ఏడాదినాటి అక్షరాలుదీనంగా చూశాయి. అది తన పెళ్ళికి మాధవ రాశ్రయంతరం చెబుతూ వ్రాసినది. మళ్ళీ ఒకసారి దీర్ఘంగా చదివింది కూడలకుకుతూ.

చిన్న విజయను దీవించి వ్రాయునది: "నీవు వ్రాసిన ఉత్తరము అందినది. నీ పెళ్ళి విషయంలో నా సలహా కోరావు కదూ. నీకు బాధాకలుగుతుందేమో. అయినా వ్రాస్తున్నాను. శేఖరుకి నీకు దేనిలోనూ సామ్యంకుదరదమ్మా. చిన్న ప్పటినుంచి అతని తత్వమే అంత. సంస్కారం తొడిగిగాలేదని చెప్పాచ్చు. అయినా ముందే నువ్వు శేఖరుతో కలుసుకున్నావని తెలిస్తే, నా శాయశక్తులా ఒద్దని చెప్పేవాన్ని. అంతకన్నా ఏమీ చెప్పాలేను. నాన్నగారికి నమస్కారాలనిచెప్పు. ఇప్పుడు నేను కొంపకి వెళ్ళాలి. నాలుగోజల్లో వివరంగా వ్రాస్తాను. తోందరపడి నిర్ణయించుకోకు మాధవ్.

విజయ కళ్ళల్లోంచి బాధ కోపాలతో పెచ్చరిగి ఆవిరి వెలువడింది. ఆ నాడు అన్నయ్య అభ్యర్థన్ని త్రోసివేసింది. పెళ్ళికి అన్నయ్య రాకపోయినా, రాకుండా ఉండటమే మంచిదమనుకొంది. ఇది శేఖరంచేతిలో ఎలావడింది.మాధవ్ పోయినకోపానికి అదొక దోవదమా?

ఆలోచించలేక ఉత్తరాన్ని డ్రాయర్ సొరుగులో పారేసింది. నాల్గురోజుల నాడు మాధవ్ వ్రాసిన ఉత్తరం చెక్కు చెదరకుండావడి ఉంది. అన్నయ్యవ్రాసిన ఉత్తరాలు తనదాక రాకుండా శిథిలమవుతున్నాయన్న మాట. మాధవ్ వ్రాసిన అడ్రస్ బాలిగా నవ్వింది. విజయనుచూసి దాని ప్రక్కనే తను వ్రాసి పంపించమని అచ్చిన కథను చూసిన విజయకి అసహ్యమేసింది. రెండుగా చించేసి కుబుట్టలోనుగా పారేసింది.

"విజయా తలుపుతియ్యి" శేఖరం తలుపుని కొడుతున్న చప్పుడికి కళ్ళు తడుచుకుని తలుపు తెరిచింది.

"ఏంచేస్తున్నావు?ఊ క్విక్ సాయంత్రం కైలుబండి వెళ్తున్నాను. బట్టలురేడీగా ఉన్నాయా? బూట్లు విప్పుకుంటూ అన్నాడు శేఖర్.

అరె! తను అసలు వాటిని మరిచి పోయింది. మాట్లాడకుండా నడిచింది దొడ్డోకి.

ఏం ఉతకడం? కోపంగా అడిగాడు శేఖర్.

లేదకడి మరిచిపోయాను, గట్టిగా పిండ ఆరేస్తాను. సాయంత్రం మీరు వెళ్ళే టప్పటికి ఎండుకాయి లెండి.

పేళ్ళ నున్నాడో ఆలోచిస్తూ ఊరు కున్నాడు శేఖర్.

బట్టలు ఆరేస్తున్న విజయ భర్త పిలు పుతో లోపలికి వచ్చింది.

ఇదంతా ఏమిటి? విజయ ఏంచేసిన కథలాలూకూ కాగితాలను చూపిస్తూ అడిగాడు శేఖర్. అరిశాలిమంట నెత్తి కెక్కింది.

మీకు తెలీదా

అసలు నా డ్రాయరు ఎవరు ముట్టు కోమన్నారు.?

ఏం ఈ ఇంట్లో వస్తువులు నేనంత ముట్టుకోకూడదనేనా? ఇంతకీ నే నిచ్చిన కథని డ్రాయర్‌లో పడేసి పంపిద్దామని చెప్పారుగా! ఏందుకా అబద్ధం.

పటప్ గట్టిగా అరిచాడు.

ఏం ఆ కథలు పంపించడమూ, అడ్డ మైనవాళ్ళు ఉత్తరాలు వ్రాయడ మూనా.?

ఇదేం కోగంకొంపకాదు. నీవాడ్డుల్లో ఉండు. విజయకి పీడువు ఆగలేదు.

మాటలు సరిగా రానీయండి ఎవరికి ఉత్తరాలు వ్రాస్తున్నాను. మాధవ్ అన్నయ్య గురించేగా మీరనేది. ఎందు కంత అనుమానం అన్నయ్యకి నేనంటే ప్రాణం. అన్నయ్య వ్రాసిన ఉత్తరా లన్నీ దాచిపెట్టి నన్నడుగుతారే? ఎందు కంత కక్షమీకు.

శేఖర్ చిన్నవ లేలాడు. వోర్మువ్ ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా? అయితే అన్నీ సోదా చేశావన్నమాట సిగ్గు లేకుండా అడుగుతున్నావా? ఉత్తరాలు దాచి పెడ్తాను. తగలబెడ్తా నను. ఎవడసలు వాడు వ్రాయటానికి ఇది సంసారమని గుర్తుపెట్టుకో, అడ్డ మైన వాళ్ళూ వేషం వేయడానికి ఇదేం నీ జాబు ఇల్లుకాదు. మీ యిద్దరి సంగతి నాకు తెలుస్తూనే, ప్రాణంట ప్రాణం పో వాడితోనే.

ఆశ్చర్యంతో వెమదిరిగిన విజయ నిశ్చేష్టిత అయింది.

ఎదురుగా గుమ్మంలో మాధవ్ మాటుకేసుకో సుంచున్నాడు. తమ సంభాషణ విన్నాడని అతని ముఖ లక్షణాలు తెల్పుతున్నాయి. అనుకోని అతని రాకకు తమ సంభాషణకి సిగ్గు పడి పోయింది విజయ.

లోపలికి రాఅన్నయ్యా బలవంతంగా అంది.

ఆ పిలుపు విన్న శేఖరం మొఖంలో పైశాచికత్వం పరుగులు తీసింది. చీదరిం చుకుంటు వెళ్లిపోయాడు లోపలికి.

విజయా నా రాక మీ కుటుంబంలో ఇంత అశాంతి రేపుతుందనే అసలు రాకపోయ్యేవాడనమ్మా మాధవ్ కాళ్ళు కడుకుంటూ అన్నాడు మెల్లిగా.

లేదన్నయ్యా ఈ చెల్లెలికి నీ రాక ఎప్పుడూ సంతోషంగానే ఉంటుంది". మనసులో అనుకుని కూడా పైకి అన కుండా తలదించేసింది. విజయ.

"భోజనం చేద్దువుగానిలే అన్నయ్యా"

"లేదమ్మా రైలుబండలో భోంచేసి వచ్చాను"

అది అబద్ధమని తెలిసినా సమాధాన మీయలేకపోయింది విజయ. ఒక పాళీ ట్ని పసుపూకుంకంతో ఇస్తూ జలజలా కన్నీటిని రాల్చేశాడు మాధవ్.

"ఇవన్నీ ఎందుకన్నయ్యా, నేనిక అవసరాసం చాలకుండాన"

"మాధవ్ అంతగా పిలిచకుండా ఎవరూ కట్టుకోవడంలేదు. మర్యాదగా తీసు కెళ్ళు" శేఖరం తీక్షణంగా చూస్తు అన్నాడు.

"శేఖరం" కోపంతో అరిచిన మాధవ్ సౌమ్యంగా మారిపోయాడు.

"పీజీ శేఖర్ నా మీద కోపంతో అన్నా చెల్లెళ్ళమధ్య నీచ సంబంధం అంటగట్టకు. నువ్విక మారిపోతావను కోలేదు. కుత్సితంగా తలలోచిందకు శేఖర్ నువ్వుఅనుమానపడుతున్నావంటే నా చెల్లి జీవితంలో ఎప్పుడూ అడుగు పెట్టేవాణ్ణివాడు. వస్తాను. వెళ్ళొస్తా నమ్మా విజయా" గొణుక్కున వెనుదిరిగి భారంగా వెళ్ళిపోయాడు మాధవ్.

"వెళ్ళనీ సిగ్గులేకపోతుంది నాదగ్గర ఆటలు సాగుతాయనుకున్నాడు" మాధవ్ వెనకాల వెళ్ళిపోతున్న విజయ చేతిని లాగేశాడు శేఖర్.

ఆరాత్రి ప్రయాణంకూడా మానుకుని అనుమానపిశాచంతో స్త్రీ పురుషుల సంబంధాన్ని నీచంగా ఆలోచించే శేఖర్ సంకుచిత్తత్వము ఆ అన్నా చెల్లెళ్ళమధ్య కొన్ని వందల మైళ్ళ దూరం సృష్టించింది.

రష్యాలో రచయితలకున్న అవకాశాలు

వ్యతిరేకానికి చెందిన సోవియట్ రచయితతోనైనా మీరు మాట్లాడి, సోవియట్ దేశంలో సాహిత్యానికున్న స్థానాన్ని గురించి ప్రస్తావిస్తే మీ సంభాషణ తప్పనిసరిగా సోవియట్ ప్రజా జీవితంలో సాహిత్యమూ, రచయితా నిర్వహించేపాత్ర ఏమిటి అనే విషయానికి దారితీస్తుంది. సోవియట్ రచయితలు ఎల్లప్పుడూ, తమ సృజనాత్మక కృషికి పాఠకుల "పోషకు"లని, వారి అభిప్రాయమే ఉన్నతమైన ప్రమాణమని నొక్కి చెబుతారు.

ప్రముఖ సోవియట్ రచయితలలో ఒకరైన అన్నా కరవయేవా ఒకసారి మాట్లాడుతూ, సోవియట్ యూనియన్ వాతావరణమై పోయిన తన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించుకుంటూ, ప్రతి వారికీ చేతినిండా పనివున్న 1920 వ దశాబ్దాన్ని ఆమెఎన్నటికీ మరచిపోజాలమని అన్నారు. ఆ రోజులలో ఆమె ఇంకా ప్రజాభ్యుదయపథంచేరుదు సరికదా, ఒక రచయితగా కూడ గుర్తింపబడలేదు. ప్రజలూ, స్థానిక ప్రభుత్వం ఆమెకు ఎంతో తోడ్పడ్డారు. ఆమె రాయదల్చుకున్న నవలకు కావలసిన సమాచార మంతా వారు ఇచ్చారు.

"ప్రజల సహాయం మూలంగానే "టంబరు మిల్లు" అనే నా నవల వెలువడింది. నా అంతటనేనుగా అయితే అంతపెద్ద నవలను రాయగలిగి వుండే దాన్నికాదు" అన్నారామె.

అన్నా కరవయేవాకు ఒక్కరికే అలాంటి భావాలున్నవు. ఉదాహరణకు సోవియట్ ప్రాచ్యంలోని రచయితలు సోషలిస్టు విప్లవ ధర్మమా అనే తాము తమ జాతీయ సాహిత్యాన్ని సృష్టించ గలిగామని బాహాటంగాలేకుండా ప్రకటిం చారు. 1917 లో ఆ విప్లవమే జరిగి వుండకపోతే, సోవియట్ సాహిత్యంలో అనేక జాతీయ భాషలలో అంతమంది రచయితలు వచ్చివుండేవారు కారు.

భారతదేశాన్ని చాలాసార్లు సందర్శించిన ప్రఖ్యాత తుర్క్‌మేనియన్ రచయిత జెద్దీ కెర్బలయేవ్, ఇలా అన్నారు:

"ప్రస్తుతం మా రిపబ్లిక్‌లో వచన రచన ఎక్కువ ప్రజలంగా వుంది. పాలు గైదు దశాబ్దాల క్రితం, తుర్క్‌మన్ ప్రజలకు నవల ఎలా వుంటుందో, కనీసం కథఎలా వుంటుందో తెలియదంటే అతిశయోక్తికాదు. గత అర్థ శతాబ్దంలో సృష్టింపబడిన సాహిత్యమే మెదడుకు మేతనిస్తుంది. చారిత్రక దృష్టితో చూస్తే ఇది చాలా స్వల్పకాలం. కాని, మా సమాజాభివృద్ధికి అదియొక యుగమనే ప్రతిఖనూ చెప్పాలి. రచయితలు తమ ప్రజలను అభివృద్ధి చేసుకోడానికి స్వాతంత్ర్యం ఇవ్వబడింది. దానికి బదులుగా మేము జీవితానికి విలువ కట్టడంలోనూ, పని యెడల మా దృక్పథంలోనూ నిజాయితీని ప్రదర్శించవలసివచ్చింది. ఎందు చేతనంటే అబద్ధాలు రాసినా అతుకులు బొతుకులుగా రాసినా పాఠకులు క్షమించరు. లెనిన్ వారసులకు తగిన రచనలే మానుండి వస్తాయని వారు ఆశిస్తారు.

"నృజనాత్మక రచనలను సాగించడానికి రచయితలకుండవలసిన స్వాతంత్ర్యాన్ని గురించి ప్రస్తావిస్తున్నాం గమక యీ సందర్భంలో ఇంగ్లీషు రచయిత జేమ్స్‌అల్‌డ్రిడ్ చెప్పిన మాటలను ఉదహరిస్తాను. "స్వేచ్ఛగా"వున్నప్పటి ప్రపంచంలో సృజనాత్మక రచనలను చేయడానికి రచయితకున్న స్వాతంత్ర్యాన్ని ఆయన నిర్వచించారు. అభ్యుదయ భావాలుగలరచయితలు అభావాలను సమర్థిస్తూ రాసిన పుస్తకం ప్రచురింపబడేలాగ చేయాలంటే డెయ్యం కంటె కూడా ఎక్కువ భీతులుమారులుగా వుండాలి, విమర్శకులు దానిని వ్యభిచారమంటారు. రాజకీయాలలోకి దిగడంకంటె, ఆ రచయిత తన కథానాయకుని స్వభావాన్ని మరింత ఎక్కువగా వివరించడం మంచిదంటారు. రచయితకు రాజకీయాలలో ఆసక్తి వుండకూడదు. సమాజంపట్ల తనకు బాధ్యత వుందని అతడు అనుకోకూడదు అన్నారాయన.

కాని సోవియట్ రచయిత విషయంలో అలాకాదు. జీవితంపట్ల ఆసక్తిని కలిగివుండటమే వారి ప్రధాన కర్తవ్యం. పశ్చిమదేశాలలోని రచయితల జీవితం కష్టభూయిష్ఠమైనదన్న మాటనిజమే. వారిపట్ల నాకు పూర్తి సానుభూతివుంది. ఆ పరిస్థితులలో పరిణామైన మార్గం ఏమిటో తలుసుకొనగల్గిన వారినే నేనెంతో గౌరవిస్తాను. ఈ సందర్భంలో ముల్క్‌రాజ్ ఆనంద్ మాటలను ఉదహరించకుండా వుండజాను. రచయితలు, జీవితంలో ప్రధాన సంఘటనలనుంచి మారింగా వుండకూడదని ప్రపంచ రచయితలందరి మధ్య సంపర్కాలు వుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బెంగాలీ సర్వమేధా కర్తయిన క్షితిమోహన్ సేన్ మైత్రీ చెప్పిన మాటలను కూడా ఉదహరించుతాను. "ప్రజలను ఆనందపర్చి, వారికి మరింత బలాన్ని కలిగించి, జీవితాన్ని మరింత అందమైనదిగా చేయడానికి తొడ్పడని సంగీతమూ, కళలూ నిరుపయోగం అన్నారాయన

జెర్జీ కెర్బలయేవ్ చెప్పినపైమాటలను వింటూవుంటే అనేక మంది సోవియట్ రచయితలతోనేను జరిపిన సంభాషణలు జ్ఞప్తికి వచ్చాయి. ఆ రచయిత లంతా తమ కార్యకలాపాలలోనూ, రచనలలోనూ, మానవుని ఘనతనూ, సత్యంపట్ల మానవునికుండే ప్రేమనూ, వివిధ దేశాల సంస్కృతులలోగల ప్రత్యేకతాన్ని తెలియజేస్తున్నారు. ప్రపంచంలోని అభ్యుదయ కారులుగల రచయితలందరితోనూ వారికిగల ఐక్యత ఇందులోనే కనబడుతుంది.

సృజనాత్మక కార్యకలాపాల అభివృద్ధి

సోవియట్ రచయితలకు ఒకసంఘం వుంది. 1932 లో గోర్కీ పోర్కాసాహంతో అదివెలకొల్పబడింది. ఆసంఘం చేసేపని, కేవలం రచయితలందరినీ ఐక్యపర్చడమేకాదు; రచయితలు తమ ఉమ్మడి శక్తిని గుర్తించేట్లు చేయడం రచనలలోగల రకరకాల సృజనాత్మక ధోరణులను సాధ్యమైనంత వివరంగా నిర్వచించడం, దేశంలోగల సృజనాత్మక శక్తినంతటినీ సడపడంలో వారి లక్ష్యాలన్నిటినీ ఐక్యపర్చడం మొదలైన కర్తవ్యాలను అది నెరవేర్చుతుంది. వర్తకుల సృజనాత్మక కృషికి హద్దులు పెట్టడంకాకుండా, పురోగమనానికి పూర్తి అవకాశాలనివ్వడం ప్రధాన కర్తవ్యం.

రచయితల మహాసభయే ఉన్నతాధికార సంఘం. అది ఒక కమిటీని ఎన్నుకుంటుంది. మరొక మహాసభ జరిగే

తమారా జాలోతుఖినా

వరకూ సంఘకార్యకలాపాలను యీ కమిటియే నడుపుతూ వుంటుంది. ప్రతి యూనియన్ రిపబ్లిక్‌లోనూ అటానమస్ రిపబ్లిక్‌లోనూ, సృజనాత్మక రచయితల సంఘాలున్నాయి. అట్లే సోవియట్ రచయితల సమాఖ్య ఒక సార స్వతనిధిని నెలకొల్పుతుంది.

ఈ నిధిని నెలకొల్పడంలోగల ఆశయం ఏమిటని చేను, సోవియట్ దేశ రచయితల సమాఖ్య కార్యదర్శి శాంస్తాంతిన్ వారాన్‌కోవ్‌ను అడిగాను. ఆయన చెప్పిన వివరాలివి.

రచయిత సృజనాత్మక కార్యకలాపాలను అభివృద్ధిచేయడానికీ, వ